వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 31 జనవరి 2024

## యన్‌యంయు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ధర్నా

మైదుకూరు జనవరి 30, ప్రభాత వార్త



విశాఖ జిల్లా డిపిటిఓ సంస్థకు నష్టం సమకూరుస్తూ అనాలోచిత నిర్ణయా లతో సర్వీసులను రద్దు పరుస్తూ సంస్థకు నష్టం కలగజేయడమే కాకుండా తగిన సలహాలు, సూచనలు ఇచ్చి నందు కు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసి యేషన్ నాయకులతో నాకే సలహా ఇస్తారా అంటూ వేధింపులకు గురి చేయ టాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు మైదుకూరు డిపోలో యన్‌యంయు ఆధ్వర్యంలో మంగళవారం గేట్ మీటింగ్ ధర్నా నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ జనవరి 2009 సర్క్యూలర్‌ను తక్షణమే అమలు చేయాలని, అన్యాయంగా యన్‌యంయుఎ నాయకులను పోలీసు స్టేషన్‌లో నిర్బంధించేందుకు కారణమైన విశాఖ డిపిటిఓ పైన చర్యలు తీసుకోవడంతో పాటు ఇతర సమస్యలు తీర్చాలని డిమాండు చేశారు. ధర్నాల డిపో ప్రెసిడెంటు బి.యస్.రెడ్డి. డిపో కార్యదర్శి బి.సిద్దయ్య డ్రైవర్లు, కండక్టర్లు వర్కర్లు భారీగ పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మగాంధీ చూపిన మార్గాన్ని అనుసరించాలి

– జిల్లా ఎస్పీ కృష్ణారావు

రాయచోటి, జనవరి 30, ప్రభాత వార్త :



జాతిపిత మహాత్మగాంధీ చూపిన మార్గాన్ని మనమందరం అనుసరించాలని జిల్లా ఎస్పీ కృష్ణా రావు ఐపిఎస్ అన్నారు. మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళ వారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో మహాత్మగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సత్యం అహింస మార్గాలే జాతిపిత ఆయుధాలు, 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన జాతిపిత మహాత్మగాంధీ 76వ వర్ధంతి అని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధు డిగా దేశంపై చెరగని ముద్ర వేసిన గాంధీజీ 1948 జనవరి 30న హత్యకు గురైయ్యారని, బాపూజీ చూపిన సత్యం అహింస మార్గాలు భావితరాలకు బంగారు బాటలుగా నిలిచాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, దిశ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐలు, పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది మహిళా పక్షపాత ప్రభుత్వ

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

### వైఎస్ఆర్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





రాయచోటి, జనవరి 30, ప్రభాత వార్త :

జగన్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని వైఎస్ఆర్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపాలిటి, రూరల్, మండల వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగు విడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటికి సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు. వైఎస్ఆర్ ఆసరా ద్వారా రాయచోటి నియోజకవర్గంలో నాలుగు విడతల్లో 108,,97,16,863 మాఫీ అయిందన్నారు. మున్సిపాలిటిలో 745 సంఘాలకు రూ. 5.34 కోట్లు, రూరల్ మండలంలో 424 సంఘాలకు రూ. 3.14.08.783 లబ్ది చేకూరిందన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథాల లబ్ది పొందడం జరుగుతుందన్నారు. జగన్‌కు ప్రచార సారథులు అక్క చెల్లెమ్మలేనన్నారు. ముఖ్యమంత్రి జగనన్న తమ జీవితాలలో వెలుగులు నింపుతున్నారని, వారి మేలు మరువలేనిదని డ్వాక్రా అక్క చెల్లెమ్మలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై జగన్ అంటూ పెద్ద ఎత్తున హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటి చైర్మన్‌లు వండాడి వెంకటేశ్వర్లు, కర్ణపు విశ్వనాథ రెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జడ్పిటిసి వెంకటేశ్వరరెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, ఏపి ఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్‌ఖాన్, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, ఎంపిడిఓ మల్‌రెడ్డి, డిఆర్‌డిఎ ఇన్‌చార్జి పిడి సత్యనారాయణ, కౌన్సిలరర్లు, పట్టణ నాయకులు, రూరల్ మండ లం ఎంపిటిసిలు, సర్పంచులు రామచంద్రారెడ్డి, విశ్వనాథనాయుడు, రామ్మో హన్, నాయకులు, మున్సిపల్ ఆర్ఐ మల్లిఖార్జున, మెప్మా అధికారులు నాగరాజు, అబ్బాస్, డిఆర్‌డిఎ అధికారి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

**జిల్లా కేంద్రాన్ని తీసుకెళ్లాలంటే నా శవాన్ని తొక్కుకుని వెళ్లాలి**

జిల్లా కేంద్రాన్ని తీసుకెళ్లాలంటే ముందు నా శవాన్ని తొక్కుకుని వెళ్లాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రం రాయ చోటిని తీసేసి మదనపల్లె లేదా రాజంపేటను చేస్తామని లోకేష్, చంద్రబాబులు చెబుతున్నారని, అది వారి వల్ల కాదని, ప్రాణాలైన అడ్డుపెట్టి రాయచోటి జిల్లా కేంద్రాన్ని నిలబెట్టి తీరుతామన్నారు.

### రహదారికి రాళ్ల భయం

# ప్రయాణికులకు ప్రాణ భయం

## మరమ్మత్తుల పేరుతో కంకర తోలేరు...మరమ్మత్తులు మరిచారు..

రాజంపేట,జనవరి 30,ప్రభాతవార్త:



ప్రజల ప్రయాణాలకు అనువుగా ఉండాల్సిన ప్రధాన రహదారులు, ప్రజలకు రోజురోజుకు ప్రాణాంతకంగా మారుతున్నాయి. కడప, రేణిగుంట, ప్రధాన రహదారి ఏడాదికి నాటుగైదు,దపాలుగా గుంతలు పడి ప్రయాణికులకు, రోడ్డుపై వెళ్లే వాహనాలకు తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నాయి. సంబందిత హైవే శాఖ అధికారులు,బాధ్యత రాహిత్యంగా పనులు చేప్పటడం దారుణంగా ఉంది.ముందే రోడ్డుపై,పెద్ద,పెద్ద వాహ నాలు, ద్వాచక్ర వాహనాలు, వెళ్లాలంటే అందులో వెళ్లి ప్రయాణికులకు నరకాలు కనపడుతున్నాయి. ఇలాంటి రోడ్లను మరమ్మత్తులు చేసేందుకు, ప్రత్యేక వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు దెబ్బతిని గుంతలు పడిన వాటిని మరమ్మత్తుల చేసేందుకు కోట్లాది రైపాయలు నిధులను ప్రభుత్వం ఏటా మంజూరు చేయడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఇటీవల వచ్చిన తుఫానులకు ప్రధాన రహదారి బాగా దెబ్బతిని,బావులను తలపించే గుం తలు ఏర్పడ్డాయి.వీటిని పూడ్చేందుకు ఇప్పటికే చాలా జాప్యం చేశారు. దీంతో రోడ్డుపై వెళ్లే అనేక వాహనాలు దెబ్బ తినడమే కాకుండా అధికంగా రోడ్డు ప్రమాదాలు కూడా జరిగి,ఎందరివో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇలాంటి వాటి పట్ల సండంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రయాణికులకు వాహనాలకు అనువుగా ఉండే విధంగా మరమ్మత్తులు చేపట్టాల్సిందిపోయి వాటి గురించి పట్టిం చుకున్న దాఖలాలు లేవు. ఇవి ఇలా ఉంటే గత రెండు రోజుల నుంచి మర మ్మత్తుల పేరుతో రహదారిపై పెద్దపెద్ద కంకరరాళ్లతోలి మరమ్మత్తులు చేయకుండా వదిలేశారు. దీనిపై వాహనాలు వెళుతుంటే టైర్ల కింద నుంచి కంకర రాళ్లు బెడిసి దారిన వెళ్లే ప్రయాణికులకు గాయాలు అవుతున్నాయి.ఇదే కాకుండా రోడ్డు పక్కనే ఉన్న ఇళ్లలోకి కూడా వాహనాల కింద పడి బెడిసిన రాళ్లు కూడా గ్రామ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడు తున్నాయి. అధికారులు పర్సంటేజీలు తీసుకోవడం తప్ప వాటి పట్ల చర్యలు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన పనులు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తు న్నారు. ఒక మాటలో చెప్పాలంటే అధికారులు ప్రజల కోసం పనులు చేసినట్టు లేరు కానీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లే ప్రధాన రహదారిపై వారు తోలి వదిలేసిన కంకరరాళ్లు చూస్తే తెలుస్తుంది. వీటి పట్ల చర్యలు తీసుకోవాల్సిన పైస్థాయి అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లే వివరిం చడం వచ్చిన నిధులను ఖర్చు చేసి ప్రజా ఉపయోగాల కోసం చేపట్టాల్సిన పనులు పట్ల జాప్యం చేస్తూ,ప్రజలకు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు కలిగిస్తున్నారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

# ఉపాధిలో బయట పడిన లుక లుకలు



పిడి మద్దిలేటికి ఫిర్యాదు చేస్తున్న పోల్లోపల్లె గ్రామస్తులు

### నిక్కచ్చిగా సాగని సామాజిక తనిఖీ

### మమ అనిపించిన అధికారులు

### బాధితులపై చర్యలు తీసుకుంటాం : పిడి మద్దిలేటి

చిట్వేలి, జనవరి 30 ప్రభాతవార్త

అన్ని వర్గాలకు గ్రామస్థాయిలో ఉపాది కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాదిహామీ పథకం అధికారుల పర్యవేక్షణ లోపంతో, క్షేత్రస్థాయి సిబ్బంది లాభార్జన తీరుతో చిట్వేలి మండల పరిధిలో లోపభూయిష్టంగా సాగుతుందన్న వాదనలు ప్రజల నుంచి బలంగా వినిపిస్తు న్నాయి. కాగా గడిచిన 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన 18వ విడత సామాజిక తనిఖీపై మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం నందు పిడి మద్దిలేటి అధ్యక్షతన ఎంపిడిఓ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. మండల పరిధిలోని 21 పంచాయతీలకు వేతనాలు 7 కోట్ల 60 లక్షలు, మెటీరియల్ 2 కోట్ల 40 లక్షలు కలుపుకొని 10 కోట్ల 5 లక్షల మేర ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. ఫిష్ పాండ్, చానల్స్ పనులను నీరు నిండి ఉండడంతోను, పలుచోట్ల దట్టమైన కంపచెట్లు ఉండడంతో పరిశీలనకు వీలు కాలే దని సామాజిక తనిఖీ అధికారులు తెలిపారు. చేసిన పనులకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం, ఫొటోలను అప్లోడ్ చేయకపోవడం పలు గ్రామాల్లోనూ చోటు చేసుకుంది. పలుచోట్ల అవిన్యూ ప్లాంటేషన్ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో చెట్లు లేకపోవడం గుర్తించామని అధికారులు అన్నారు. కాగా గత కొంతకాలంగా పోల్లోపల్లె ఉపాదిహామీలో చోటు చేసుకున్న అవకతవలపై బాధితులు జిల్లా మెజి స్ట్రేటును కలిసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని పనులు చేయకుండానే బిల్లులు స్వాహా చేయడం, కొందరికి మాత్రమే ప్రయోజనం చేకూర్చ డం, ఫోర్జరీ సంతకాలు లాంటి సమస్యలను పెద్దఎత్తున గ్రామ ప్రజలు పిడి దృష్టికి తీసుకెళ్లారు. ఈ గ్రామ సమస్యపై ఎపిఓ చంద్రకళ సమాధానం చెప్పలేక సభలో కంటతడి పెట్టడం ఆశ్చర్యానికి గురి చేసింది. పత్తిగుంటవారిపల్లె నుంచి ఓ వ్యక్తి వంద రోజులు పనిచేసినా వేతనం అం దలేదని ఫిర్యాదు చేశారు. ఆధార్ అనుసంధానం ఇతరుల అకౌంట్‌తో ఉండటం వల్లే ఇబ్బంది కలిగిందని అధికారులు చెప్పడంతో ఇలాంటి సమస్యను మొదట్లోనే గుర్తించి లబ్దిదారులకు ప్రత్యామ్నా యం ఆలోచించి ఉండాలని, చేసిన తప్పిదాలకు ఉద్యోగుల వేతనాల్లో కోత విధించి లబ్దిదారునికి న్యాయం చేయాలని పిడి సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఉండదని వికలాంగులకు ప్రత్యేక గ్రూపు లను తయారు చేయాలని పిడి మద్దిలేటి ఎపిఓకు సూచించారు. ఆర్థిక సంవత్స రంలో చేసిన పనులను సామాజిక తనిఖీ బృందం నిక్కచ్చిగా తనిఖీ చేసి నిజా లను బయట పెట్టవలసిన క్రమంలో గ్రామాల్లో ముందస్తు సమాచారం ఇవ్వలేదని, గ్రామసభలు నిర్వహించలేదని, నామమాత్రంగా తనిఖ చేపట్టారని, జరిగిన తప్పి దాలను వెల్లడించాల్సిన వారే జేబులు నింపుకొని కప్పి పుచ్చారన్న విమర్శలు వెల్లు వెత్తాయి. ఈ కార్యక్రమంలో ఎపిడి ప్రతాప్, ఎంపిపి టంగుటూరి చంద్ర, వైస్ ఎంపిపి చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఎల్వి మోహన్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ బాలు, మండల, క్షేత్రస్థాయి ఉపాదిహామీ సిబ్బంది, వేతనదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## సచివాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్





బద్వేలు,, జనవరి 30 ప్రభాతవార్త

అర్హుడైన ప్రతి లబ్దిదారుడు ప్రబుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు అన్నారు. బద్వేలు మండలం వనంపుల పంచా యతీ బాలాయపల్లె గ్రామంలో గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పంచాయతీరాజ్ సలహాదారులు డాక్టర్ నాగార్జునరెడ్డి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరుతున్నాయని అన్నారు. ఏ సమస్య వచ్చినా సచివాలయంలో తక్షణమే పరిష్కరించుకునేందుకు అందుబాటులో సిబ్బంది ఉంటారని, మండలాలకు వెళ్లకుండా గ్రామ పంచాయతీ పరిధిలోని వారి సచివాల యంలోని అన్ని సమస్యలకు పరిష్కారం ఉంటుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ప్రతి పథకాన్ని పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని పథకాలు పొందని వారు సచివాలయం ద్వారా నమోదు చేసుకుంటే అన్ని పథకాలకు లబ్ది పొందడం సులభతరం అవుతుందన్నారు. ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి మాట్లడుతూ గతంలో ప్రజా సమస్యల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ సమయాన్ని వృథా చేసుకుంటూ తిరిగే పరిస్థితి ఏర్పడేదని, జగన్ ప్రభుత్వంలో వారి ఇంటికే పథకాలు చేరేలా రూపకల్పన చేసి సచివాలయ వ్యవస్థను పటిష్ట పరిచారన్నా రు. ఈ వ్యవస్థ ద్వారా ఎంతోమంది అర్హులైన పేదలకు వారి ముంగిటకు వస్తున్నా యన్నారు. గతంలో పెన్షన్లు తీసుకోవాలంటే వ్యయ ప్రయాసలతో వృద్దులు ఇబ్బందులు పడేవారని, ఈరోజు 1వ తేది తెల్లవారకముందే పెన్షన్లు అందుతున్నా యన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చేదోడు, వాదోడుగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారన్నారు. ప్రతి పంచాయతీలో సచివా లయం ఏర్పాటు చేసి వ్యవస్థ ద్వారా సమస్యలు తక్షణమే పరిష్కార మయ్యేలా సిబ్బంది కృషిచేస్తున్నారన్నారు. వీటికితోడు వైఎస్సార్ హెల్త్ క్లినిక్ గ్రామాలలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేదలకు ఆరోగ్యం ఎంత అవసరమో జగగన్న గుర్తించి అక్కడే క్లినిక్‌లు ఏర్పాటు చేసి సదుపాయాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో ఆకుల వెంకటరమణ, పీఆర్‌ఈఈ నాగరాజు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి,వంకెల పెద్ద పోలిరెడ్డి, జడ్పీటీసీ చిన్న పోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వరరెడ్డి, ఎంపీపీ భర్త రామసుబ్బారెడ్డి, రమణమ్మ, మల్లేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# హాస్టల్ పిల్లలకు రక్షణ కరువు





ముద్దనూరు, జనవరి 30, ప్రభాతవార్త

స్థానిక ముద్దనూరు పట్టణంలో రైల్వేస్టేషన్ సమీ ప నున్న బాలల సాంఘీక సంక్షేమ వసతి గృహం నందు బాల లు మలమూత్ర విసర్జనకు ఆరుబయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని విద్యార్థులకు ఏదైన ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. వివరాల్లోకి వెలితే హాస్టల్ బాత్రూంలు చాలా రోజు లుగా రిపేర్‌లో ఉన్నాయని, మరమ్మత్తులు చేయని కారణం గా పిల్లలు ఆరుబయటికి వెళ్తున్నారు. ఆ బయటికి వెళ్లే క్రమంలో హాస్టల్ పరిసరాలు అంతా దట్టమైన కంప చెట్లు, విశపురుగులు పందుల బెడద ఎక్కువగా ఉన్నాయని హాస్టల్ సమీపంలోనే పెద్దకోనేరు గుంత ప్రమాదకరంగా ఉన్నదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సమ స్యను పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమా న్ని ప్రజల్లోకి అవగాహణ కల్పిస్తున్నప్పటికి ప్రభుత్వ వసతి గృహాల్లో చాలా రోజుల నుండి ఇలా మరమ్మత్తులకు నోచుకోకుండా ఉండడం శోచ నీయంగా ఉందని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు.

# నాలుగేళ్ల చిన్నారిపై అఘాయిత్యం

### ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ మహబూబ్‌బాషా

గాలివీడు, జనవరి 30(ప్రభాతవార్త):



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి మహబూబ్‌బాషా

అభం శుభం తెలియని నాలుగేళ్ల చిన్నారిపై సోమవారం సాయంత్రం ఓ కామాంధుడు అఘా యి త్యానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కమలామర్రి గ్రామానికి చెందిన బాలిక రోజులాగే సోమవారం అంగన్‌వాడీ పాఠశాలకు వెళ్లింది. అంగన్‌వాడీ నిర్వాహకురాలు తన సమీప బంధువైన 55 సంవత్సరాల రెడ్డప్పరెడ్డికి అంగన్‌వాడీ కేంద్రాన్ని చూస్తుండమని చెప్పి పని మీద బయటకు వెళ్లింది. ఇదే అదనుగా భావించిన ఆ కామాంధుడు చిన్నారిపై అఘా యిత్యానికి పాల్పడ్డాడు. ఇంటికి వెళ్లిన బాలిక విష యాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డిఎస్‌పి మహబూబ్‌బాషా లక్కిరెడ్డి పల్లె సీఐ జీవన్‌గంగాధర్‌బాబు, గాలివీడు ఎస్ఐ వెంకట శివకుమార్‌తో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకుని విచారించారు. నిందితుడిపై పోక్సో కింద కేసు నమోదు చేశారు. నిందితుడు పరారీలో ఉండడంతో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరుస్తామని డిఎస్‌పి తెలిపారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రఘురామిరెడ్డి 2లో

అధికారం ఎక్కడుంటే వీరశివ అక్కడే :ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి 2లో

## మేలు చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించండి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, జనవరి 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేసిన వైసిపి ప్రభుత్వాన్ని గుర్తించి తిరిగి గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం 27, 28, 29, 30, 31 వార్డులకు సంబం ధించిన డ్వాక్రా సంఘాల మహిళలతో స్థానిక రామేశ్వరంలో నిర్వహించిన నాలుగోవిడత వైఎస్సార్ ఆసరా సంబరాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజికవర్గంలో రామేశ్వరం తనకు ప్రత్యేకమన్నారు. తాను ఎక్కడికి వెల్లిన నియోజికవర్గ ఎమ్మెల్యేనన్నది గుర్తుండదన్నారు. ఈ సంధర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను మహిళలతో పంచుకున్నారు. 50ఏళ్లుగా కుటుంబాన్ని ఆదరిస్తున్న రామేశ్వరం ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేశారన్నారు. అందులో భాగంగా వైఎస్సార్ ఆసరా డ్వాక్రా సంఘ మహిళల రుణ మాఫి మొత్తం 200కోట్లు పూర్తిగా చెల్లించిన జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబాన్ని వైఎస్సార్ జెండా స్పర్శించిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజ లపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారుమునిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, కౌన్సిలర్లు మీడగ దీప్తి, జయలక్ష్మి, పాతకోట వంశీధర్ రెడ్డి, కమాల్ బాష, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, వైపిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు నాయిబ్రాహ్మణ సేవా సంఘానికి ఎమ్మెల్యే 33సెంట్లు భూమి వితరణ

### మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 30, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నాయిబ్రాహ్మణ సేవా సంఘం కళ్యాణ మండపానికి 33 సెంట్లు స్థలాన్ని వితరణగా ఇచ్చి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం 33సెంట్లు స్థలానికి సంబంధించిన డాక్యుమెంటును సంఘం నాయకులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అంటే తనకు ప్రత్యేక గౌరవమని మెదక వైఖరితో ఎలాంటి గొడవలకు దూరంగా జీవనం కొనసాగిస్తారని అన్నారు. నా రాజకీయ ఎదుగుదలకు నాయి బ్రాహ్మణుల పాత్ర ఉందన్నారు. ఎన్నికల అనంతరం కళ్యాణ మండప నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలలో ఏ ప్రభుత్వమైతే ప్రజలకు మేలు చేసిందో గుర్తించి వారికి ఓటేస్తారని తెలిపారు. మన రాష్ట్రంలో చంద్రబాబు పాలనకు జగన్ పాలనకు గల వ్యత్యాసాన్ని గమనించాలని విజ్ఞప్తిచేశారు. టిటిడి పాలకమండలి సభ్యులు సిద్దవటం యానాదయ్య మాట్లాడుతూ ఎంతో మానకవతా హృదయంతో నాయి బ్రాహ్మణులను గుర్తించి వారి అభివృద్ధి కోసం కళ్యాణమండపం నిర్మాణం కోసం ఒక అడుగు ముందుకు వేసి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి 33సెంట్ల స్థలాన్ని వితరణగా ఇవ్వడం ఆయన దాతృత్వానికినిదర్శనం అన్నారు. అనంతరం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలను పంపిణి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు,కోనేటి సునంద, జిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు ఎం.గుర్రప్ప, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు కిశోర్, సంజీవకర్ణ, కృష్ణ, నరసింహ, మస్తాన్, సుధాకర్‌తో పాటు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు, జనవరి 30, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘంలోని స్థానిక శ్రీనివాస్ నగర్‌లో మంగళ వారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మోనికా రెడ్డి, సోదరి హరితారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ఇంటికి వెల్లి తెలుగు దేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అందుకుసంబంధించిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ గోలె, కోగటం నాయబ్, కరీముల్లా, గఫార్, నూర్, తాటి శ్రీనివాసులు యాదవ్, ఆవుల దస్తగిరయ్య, పట్నం మాబాష, గగ్గుటూరి గౌస్ మొహీద్దీన్, పుల్లారెడ్డి, నరసింహారెడ్డి, కమాల్‌బాష, ద్వారకానగర్ కిట్టు, సుధాకర్ యాదవ్, శ్రీని వాసులరెడ్డి, ఆచార్లకాలనీ మార్తల ప్రతాప్‌రెడ్డి, హోటల్ మధు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో తెలుగుదేశం జెండా ఎగుర వేస్తాం

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 30, ప్రభాతవార్త



రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు నియోజికవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగుర వేస్తాం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని సోముల వారి పల్లె పంచాయతీ పెన్నానగర్‌లో నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వెల్లి ప్రజలకు వివరంచారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమం చంద్రబాబుతోనే సాధ్య మవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, స్థానిక నాయకులు మాజీసర్పంచ్ సాంబశివుడు, మాజీ ఎంపీటీసీ షామీర్, గఫార్, బేపారి గౌస్‌బాష, ఆరీఫ్, షరీఫ్, ఆటోబాష, ఖాసీ, సుబ్బరాయుడు, నిజాం, మహబుబ్ షరీఫ్, పల్లేటి రాముడు, గంగాధర్, విజయ్, విక్టర్, నాగేశ్వరరావు, రామచంద్రారెడ్డి, బాలయ్య, శేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, పాములేటి, నరసింహులు పాల్గొన్నారు.

## బొజ్జవారిపల్లెలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ర్యాలీ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త




రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల వారు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా 6వ రోజు మంగళవారం బొజ్జవారి పల్లె గ్రామంలో వివిధ అంశముల పైన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలమూత్రాలు మానేద్దాం మరుగుదొడ్లను వాడుదాం, ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు ప్రాణాలు తీయొద్దు, దిశా మహిళా రక్షణ, మీ భద్రతే మా బాధ్యత, ఒమిక్రాన్‌తో జరభద్రం బ్రదరూ వంటి వివిధ స్లోగన్‌లతో గ్రామంలో ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్ఎస్ఎస్ వాలెంటైర్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, స్కూల్ ఇన్ఛార్జి ఉపాధ్యాయుడు భద్రయ్య, గ్రామ పెద్దలు, ప్రిన్సిపాల్ టి.చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త



స్థానిక వైఎంఆర్ కాలనీలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘణంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించారు. స్వామి వారి చిత్ర పటాన్ని మంగళవాయిద్యాలతో పుర వీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణులు, భక్తులు పాల్గొన్నారు.

## 2న మాజీ సైనిక సంక్షేమ సంఘం జనరల్ బాడి సమావేశం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త

ఫిబ్రవరి 2వ తేది ఉదయం 10గంటలకు కొర్రపాడు రోడ్డు, భగత్‌సింగ్ కాలనీలోని టిఎస్ఆర్ కళ్యాణమండపం నందు ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి హాజరవుతున్నారని, ఆర్మీ, నేవి వైమానిక దళం నుండి పదవీవిరమణ పొందిన మాజీ సైనికులు, వీర నారీ మణులు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అన్నమయ్య డీసీసీ అభినందన సభ

రాయచోటి, జనవరి 30, ప్రభాత వార్త :



కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉమ్మడి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమా వేశాన్ని విజయవంతం చేసినందుకు పూర్తి సహకారాన్ని అందించిన అన్న మయ్య జిల్లాలోని రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు, పుంగనూరు, మదనపల్లి, తంబళ్లపల్లె కాంగ్రె స్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు ప్రత్యేకంగా రాజం పేట పార్లమెంటరీ నాయకుడు గాజుల భాస్కర్, కోడూరు కంటెస్టెంట్ అభ్యర్థి గోసాల దేవి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి శాంతయ్య, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీలకు డిసిసి అధ్యక్షులు షేక్. అల్లాబకష్ కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీలో పీసీపీ పగ్గాలు చేపట్టి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశాలకు అపూర్వ స్పందన లభించిందని, ఆమె నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ పార్టీకి పని చేయడానికి ఉత్సాహాన్ని మరింత పెంచాలని ఆయన చెప్పారు.

## రాజకీయ లబ్ధి కోసం బిజెపి ప్రయత్నిస్తోంది : సిపిఐ

రాయచోటి, జనవరి 30, ప్రభాత వార్త :

దేశంలో కులాన్ని, మతాన్ని శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట పేరుతో రానున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు, విభజన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి జి. ఈశ్వరయ్య తీవ్రంగా విమర్శించారు. సోమవారం రాయచోటి పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటి సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారం లోకి రావడానికి బిజెపి ప్రభుత్వం తీవ్రస్థాయిలో ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగ బద్దంగా నడవాల్సిన ఎన్‌ఫోర్స్‌మెంట్, సిబిఐ, సిఐడి లాంటి వాటిని కూడా వాడుకొని విపక్షాలపైన దాడులు చేయించి వారిని లొంగదీసుకోవడానికి చూస్తుందన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి చేశారని బిజెపితో అంటకాగడానికి తపన పడుతున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు సాంబ శివ, తమ్మల రాధాకృష్ణ, విశ్వనాథ్ నాయక్, సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సుధీర్ కుమార్, కోటేశ్వర రావు, సుమిత్రమ్మ, మురళి, ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, సలీంబాష పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి

చిట్వేలి, జనవరి 30 ప్రభాతవార్త



సత్యం అహింసలే ఆయుధాలుగా గాంధీజీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని పలువురు మానవతా చిట్వేలిశాఖ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మానవతా చిట్వేలిశాఖ సమావేశాన్ని స్థానిక శ్రీసాయి వికాస్ పాఠశాలలో నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మానవత 2023-24 డైరెక్టరీని ఉపసర్పంచ్ ఉమా మహేశ్వర్‌రెడ్డి సభ్యులకు అందించారు. ప్రతి గ్రామంలో మావనత సేవలు విస్తరించేలా సభ్యులు సహకారం అందించాలని సమావేశంలో కోరారు. శాంతి రథం కొరకు వాహనం అందించిన దాత ఆకేపాటి వెంకటరెడ్డికి ఈ సందర్భంగా సభ్యులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు సాయిరాం, కార్యదర్శి మునిరావు, డైరెక్టర్ సభ్యులు తిరుమల విశ్వనాథం, రంగారెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కామాటం వెంకటేశ్వర్లు, ఉపకార్యదర్శి సుబ్ర మణ్యం, జనార్దన్(జానీ), సుబ్బరాజు, కలేషా సుధీర్‌రెడ్డి, బాబు, హరిప్రసాద్, భరత్ పాల్గొన్నారు.

## మాచుపల్లి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి టిడిపితోనే సాధ్యం

### టిడిపి రాజంపేట అస్సెంబ్లీ ఇన్చార్జ బత్యాల

సిద్ధవడం,జనవరి 30,ప్రభాతవార్త:



టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి అభ్యర్థన మేరకు యువ గళం పాద యాత్రలో లోకేష్ హామీ ఇచ్చారని ఆయన మాటకు అనుగుణంగా తాను రాజంపేట ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మాచుపల్లి--ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తానని సిద్ధవటం మండల ప్రజలకు హామీ ఇస్తున్నట్లు స్పష్టం చేసిన బత్యాల చెంగలరాయుడు అనంతరం టిడిపి నేతలతో కలిసి నూతన బ్రిడ్జి నిర్మించాల్సిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు ఆయనతో పాటు సిద్ధవడం మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి మండల ఇంచార్జి దశరథ నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య,మాచుపల్లి టిడిపి నాయకుల పిచ్చి రెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వేంపల్లె, జనవరి 30, ప్రభాతవార్త

ఏఐటీయూసీ అనుబంధమైన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మంగళవారం కడపలోని కేంద్రం కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బల్లారపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా చల్లా బాలాజి, కోశాధికారిగా నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని, పెండింగ్ క్లెయిమ్స్ వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి లింగన్న,బుజ్జి, శ్రీను, మల్లికార్జున, బాలగంగులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవం

చిట్వేలి, జనవరి 30 ప్రభాతవార్త



త్యాగయ్య త్యాగబ్రహ్మగా పేరు గాంచి నాదోపాసాన ద్వారా భగవంతుని తెలుసుకోవచ్చని శ్రీరామునిపై ఎనలేని కీర్తనలు గావించి వాగ్గేయకారునిగా పేరు పొందిన సద్గురు త్యాగరాజస్వామి ఆరాధన దినోత్సవాన్ని చిట్వేలి గ్రామంలో మంగళవారం నాయి బ్రాహ్మణ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి చిత్రపటాన్ని ప్రధాన వీధిలోని శివాలయం నుంచి పాత చిట్వేలిలోని త్యాగరాజస్వామి ఆలయం వరకు మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పెద్దపల్లి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో చిన్న పిల్లల నృత్య ప్రదర్శన నిర్వహించారు. నాదస్వరం డోలు కళాకారులను పొందలూరు సుబ్బరాయుడు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు వెంకట సుబ్బయ్య, సుబ్బరాయుడు, సుబ్రహ్మణ్యం, మునిరావు, సుబ్బరాయుడు, పెద్ద ఎత్తున నాయిబ్రాహ్మణ యువత, మహిళలు పాల్గొన్నారు.

## కుల గణన కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలి

### ఆకస్మిక తనిఖీలో ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల ద్వారా జరుగుతున్న కుల గణన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఆర్‌డిఓ జి.రామ క్రిష్ణారెడ్డి ఆదేశించారు. మంగళ వారం ఆర్‌డిఓ కార్యాలయ ఆవరణం లోనే ఉన్న సచివాలయం పరిధిలో జరుగుతున్న కులగణన సర్వేను ఆయన పరిశీలించారు. ప్రతి ఇంటికి వెల్లి సామాజిక వివరాలను తెలుసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తప్పులు లేకుండా సర్వే చేయాలని సూచించారు. ఈ మేరకు సర్వేలకు సంబంధించి కొన్ని వివరాలను క్రాస్ చెక్ చేశారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ నరసింహ మూర్తి, డివైఎస్ఓ శ్రీనివాస్, సచివాలయాల అధికారులు, విఆర్‌ఒలు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ గ్యారేజీ వద్ద ధర్నా

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 30, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో గ్యారేజీ గేటు ముందు మంగళ వారం ఉదయం ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. విశాఖ పట్నం ఆర్టీసీ డీపీటీఓ నిరం కుశ వైఖరితో ఎన్ఎంయూఏ నాయకులను వేధింపులకు గురి చేస్తూ అక్రమంగా పోలీసు నిర్బంధంలోనికి నెట్టుతూ ఎండీ సర్క్యులర్ పాటించక సొంత నిర్ణయాలను అమలు పరుస్తూ ఎన్ఎంయూఏపై అనుచిత వేతలను కొనసాగిస్తున్న విశాఖపట్నం డీపీటీవో నిరంకుశ వైఖరి మరియు కార్మిక వ్యతిరేక ధోరణిలను నిరసనగా ఈ దర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. డిపో సెక్రటరీ భాను ప్రసాద్, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనకు వృత్తి విద్య ఉపయోగం

రామాపురం, జనవరి 30, ప్రభాతవార్త




జీవితంలో ఉపాధి కల్పనకు వృత్తి విద్య ఎంతో ఉపయోగపడుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌కేఎండీ అఫ్‌రోజ్ బేగం అన్నారు. మండల పరిధి లోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం 9, 10 ఇంటర్ మొదటి సంవత్సరం బాలిక లకు బ్యూటీ అండ్ వెల్ఫేర్ శిక్షణలో భాగంగా లక్కిరెడ్డిపల్లెలోని వాసుస్ బ్యూటీ సెంటర్‌లో క్షేత్రస్థాయి శిక్షణపై అవగాహన కల్పించారు. బ్యూటీకి సంబంధించిన ప్రొడక్ట్‌ను ఏ విధంగా ఉపయోగించాలో వృత్తి విద్య ఉపాధ్యా యురాలు సురేఖ, బాలికలకు అవగాహన కల్పించారు. సురేఖ బాలికలకు అవగా హణ కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 40 మద్యం బాటిళ్లు స్వాధీనం... వ్యక్తి అరెస్ట్

సంబేపల్లె, జనవరి 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని సెట్టిపల్లికి చెందిన షఫీ మంగళవారం అక్రమ మద్యం అమ్ముతూ పట్టుబడినట్లు ఎస్సై రామకృష్ణ మంగళవారం తెలిపారు. అతని వద్ద నుంచి 40 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేశామన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయండి

### - ముంపు వాసి ముమ్మడి కృష్ణారెడ్డి

కడప వైద్యవిభాగం, జనవరి 30, ప్రభాతవార్త



మా భూములపై సమగ్ర విచారణ జరిపి మా ముంపు వాసులకు న్యాయం చేయాలని ముమ్మడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమశిల బ్యాక్ వాటర్ ముంపు వాసులమైన మేము అధికారుల చుట్టూ తిరుగుతున్నామని మా భూములు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సమగ్ర విచారణ జరిపి మా డాక్యుమెంట్లు ప్రకారం మా భూములు మాకు ఆన్‌లైన్ చేయాలని ఆయన కోరారు. ఏఏ సర్వే నంబర్లు తారు మూరు అయ్యాయి, ఏఏ సర్వే నంబర్లకు ఎంత ముడుపులు అందజేశారో తమ వద్ద అన్ని రికార్డులు ఉన్నాయని తెలిపారు.

## మహాత్మగాంధీ వర్ధంతి

కడప వైద్యవిభాగం, జనవరి 30, ప్రభాతవార్త



మన జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, తెదేపా సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జింకా శీను, పాలకొండ గుడి మాజీ చైర్మన్ ఓబుల్‌రెడ్డి, 39వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర అలీ, రాయల్ కరీముల్లా, గంగిరెడ్డి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు రాజీనామా

కడప వైద్యవిభాగం, జనవరి 30, ప్రభాతవార్త

కడపలోని జోనల్ వర్కుషాపు నందు వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లోని సభ్యులందరూ ఆ యూనియన్‌కు మూకుమ్మడిగా రాజీనామాలు చేసి మొత్తం సభ్యులందరూ ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరారు. తద్వారా జోనల్ వర్కుషాపు కాంప్లెక్సులో ఏకైక యూనియన్‌గా ఎంప్లాయిస్ యూనియన్ అవతరించింది. కార్యక్రమం నాన్ ఆపరేషన్ రీజనల్ కార్యదర్శి అంకిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, జోనల్ కార్యదర్శి రాజశేఖర్, జోనల్ ఉపాధ్యక్షులు నారాయణ పాల్గొన్నారు.

## దేవతల విగ్రహాలను తొలగించడం అన్యాయం

కడప కార్పొరేషన్, జనవరి 30, ప్రభాతవార్త



కడప ఎమ్మార్వో కార్యాలయం వెనక ఉన్న దేవి దేవతల విగ్రహాలు, రేకుల షెడ్డు తొలగించడం బావ్యం కాదని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణయాదవ్, లక్ష్మి నారా యణరెడ్డి, కడప అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, పవన్‌కుమార్ అన్నారు. మంగళవారం కడప తాహసీల్దారు కార్యాలయం ఆవరణలో ఉన్న దేవాలయాన్ని పరిశీలించారు. తిరిగి ఆ విగ్రహాలను యథావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. నేడు ధర్నా కార్యక్రమంలో పాల్గొని నినాదాలు చేశారు. స్పందించిన ఎమ్మార్వో, డీఆర్వోలు వారి డిమాండ్లను ఒప్పుకోవడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మాధవిరెడ్డి, హరి ప్రసాద్, దుర్గాప్రసాద్, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, బీజేపీ నాయకులు మునగా సతీష్, చలపతి, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, పద్మ భాయి, మాదినేని రామసుబ్బయ్య, లక్ష్మణరావు, వైసీపీ కార్పొరేటర్లు సూర్య నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, న్యాయవాది భారవి, వీహెచ్‌పీ రాం మహేష్, జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు విజయ్ బట్టర్, హౌసింగ్ బోర్డు రామాలయం ధర్మకర్త వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

దువ్వూరు, జనవరి 30, ప్రభాతవార్త



మహిళా సంక్షేమం, సాధికారతే సీఎం వైఎస్.జగన్ మోహన రెడ్డి ధ్యేయమని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం దువ్వూరులోని ఓ కల్యాణ మండపంలో వైఎస్ ఆర్ ఆసరా సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అందులో భాగంగానే వైఎస్ఆర్ ఆసరా వల్ల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందు తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డ్వాక్రా మహిళల రుణాలు 4 విడతల్లో చెల్లిస్తామని ఆ మేరకు 4వ విడతల రుణాలు చెల్లించారన్నారు. అందులో భాగంగా దువ్వూరు మండలానికి ప్రస్తుతం రూ.6కోట్లు ఆసరా నిధులు విడుదల చేశారని 4వ విడతలుగా రూ.24కోట్లు డ్వాక్రా మహిళలకు అందిందన్నారు. మండలంలో 1175 సంఘాలుండగా అందులో 11వేల మంది సభ్యులున్నారన్నారు. మాజీ సీఎం చంద్రబాబు చెప్పే మాటలు నమ్మద్దన్నారు. గతంలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చేయడ లేదని ఆయన మాటలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో మహిళల రూ.6కోట్ల చెక్కును అందజేశారు. జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, జడ్పీ టీసీ ఏరువ కృష్ణయ్య, సర్పంచ్ చెండ్రాయుడు, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏరియా కోర్డినేటర్ లావణ్య, ఏబీఎం శ్రీధర్, మండల వైకాపా నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## కృష్ణవ్యాధిపై అవగాహన ర్యాలీ

దువ్వూరు, జనవరి 30, ప్రభాతవార్త



స్థానిక పీహెచ్‌సీలో మంగళ వారం మహాత్మ గాంధీ వర్ధంతి సంద ర్భంగా జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనలో భాగంగా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఇందులో డా.సురేష్‌బాబు, వికసిత, హేమలత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు అన్ని గ్రామ సచివాలయం పరిధిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరుగుతుందని ఆశా, ఆరోగ్య కార్యకర్తలతో గుర్తింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కుష్టు వ్యాధిని సుల భంగా గుర్తించవచ్చుని చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చున్నారు. వ్యాది.గ్రస్థుల పట్ల సమాజంలో విచక్షత చూపరాదన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది చంద్రమౌళి, రాజగోపాల్, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఎక్కడుంటే వీరశివ అక్కడే

### - ఎమ్మెల్యే రవిరెడ్డి

కడప కార్పొరేషన్, జనవరి 30, ప్రభాతవార్త




మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి చరిత్ర అందరికి తెలుసని, కాల మహిమ వల్ల అప్పట్లో ఎమ్మెల్యే అయ్యారు. వైసీపీ కుటుంబం వలనే టీడీపీలో మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళ వారం కడప వైఎస్ఆర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అధికారం ఎక్కడుంటే అక్కడ వీరశివారెడ్డి ఉంటారన్నారు. ఎమ్మెల్యేగా ఉండి పైరవీలు చేశారని ఆరోపించారు. 2019, 2014లో తెదేపాలో ఉన్నారని, వైసీపీ అధికారంలోకి వచ్చాక పార్టీ మారారని గుర్తు చేశారు. జగన్ దయ వల్ల గతంలో వవీరశివారెడ్డికి కాంగ్రెస్ టికెట్ వచ్చిందన్నారు. సారాయి అమ్ముకునే వారు ఇంట్లోనే పేకాట ఆడించుకునే వారు మాపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డికి లేదని, నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలని హితవు పలికారు. కార్యక్రమం లో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులిసునీల్‌కుమార్, వైకాపా నాయకులు రాజశేఖర్‌రెడ్డి, కమలాపురం నాయకులు పాల్గొన్నారు.

## నూతన భవనాలు ప్రారంభించిన మైనార్టీ మంత్రి

దువ్వూరు, జనవరి 30, ప్రభాతవార్త



దువ్వూరుకు సమీపంలోని పుల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీనివాస ఎయిడెడ్ కాలేజీ నూతన భవనాలను రాష్ట్ర మైనార్టీ శాఖామంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మంగళ వారం ప్రారంభించారు. శ్రీనివాస జూనియర్ కళాశాల భవనాలు కరస్పాండెంట్ నిర్మించారు. వీటిని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల కోసం మంచి భవ నాలు నిర్మించారని వీటిని వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇరగంరెడ్డి విజయగోపాల్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## పార్టీ సేవకు గుర్తింపు

సంబేపల్లె, జనవరి 30, ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గంలో మన టీడీపీ యాప్ ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు అరాచకాలు ప్రజలకు చేరవేస్తూ అహర్నిశలు పని చేశారని వారి సేవలు అపూర్వమని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మన టీడీపీ యాప్ చురుగ్గా పని చేసిన సంబేపల్లె మండల తెదేపా అధ్యక్షుడు చిన్నరెడ్డయ్య యాదవ్‌కు తెదేపా కేంద్ర కార్యాలయం గుర్తించి తెదేపా గుర్తు సైకిల్ బహుమతిగా పంపడం జరిగింది. ఇన్‌ఛార్జి రమేష్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా సైకిల్ సింబల్‌ను తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నాగేంద్ర పాల్గొన్నారు.

# సర్పంచుల నిరాహారదీక్ష విజయవంతం

**కలికిరి, జనవరి 30, ప్రభాతవార్త:**

ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతిలో సర్పంచుల నిధులు-విధుల కోసం మంగళవారం జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ పంచాయతీ ఛాంబర్, ఏపీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సర్పంచుల నిరాహారదీక్ష కార్యక్రమం విజయవంతం అయ్యింది. సర్పంచుల నిధులు, విధుల కోసం మహాత్మ గాంధీ వర్ధంతి రోజు సర్పంచులు నిరాహారదీక్షలఉు చేపట్టాలని ఏపీ పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్ర ప్రసాద్, ఏపీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వి.లక్ష్మీ ముత్యాలరావు ఆదేశాల మేరకు మంగళవారం ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఏపీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రెడ్డిరామ్, మరియు పంచాయతీరాజ్ సభ్యులు జనార్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచులు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా గ్రామాలలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేక సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పంపిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి తమ సొంత పథకాలకు దారిమళ్లించి వాడేసుకుంటోందన్నారు. ఇప్పటికే పార్టీలకు అతీతంగా సర్పంచులు, పంచాయతీరాజ్ సభ్యులు సర్పంచుల డిమాండ్లపై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సర్పంచుల 16 డిమాండ్లు పరిష్కరించకపోతే చలో విజయవాడ కార్యక్రమం చేపట్టి ఆమరనిరాహారదీక్ష చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీ సర్పంచుల సంఘం కార్యదర్శి రెడ్డిరామ్ మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లను గ్రామ సచివాలయాలను 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 2043 జి 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రకారం గ్రామ పంచాయతీలో విలీనం చేసి గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో అన్ని రకాల అభివృద్ధి పనులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా సర్పంచులకు సంబంధించిన 16 డిమాండ్లను పరిష్కరించాలని 16 డిమాండ్లు సర్పంచులవి కావని రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నివసించే 3.59కోట్ల గ్రామీణ ప్రజలవి అని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని రెడ్డిరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచుల నిరాహారదీక్షకు తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కాంగ్రెస్ బీసీ సంఘం నాయకులు తుడా మాజీ డైరెక్టర్లు నిరాహారదీక్ష వద్దకు వచ్చి సర్పంచులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం సర్పంచుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీప్రసన్న, సర్పంచులు గుర్రం శివకుమార్, కె.లక్ష్మీదేవి, రెడ్డప్పనాయుడు, శశికళ, వెంకటరమణ, జాబిదా, మణిరాజా, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.



## రాజంపేట కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

**– మాజీ మంత్రి పల్లంరాజు**

**బి.కొత్తకోట, జనవరి 30, ప్రభాతవార్త:**

రాజంపేట పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని రాజంపేట పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి మరియు పుంగనూరు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇన్‌ఛార్జి సింగం రామకృష్ణారెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి పల్లంరాజు సూచించారు. మంగళవారం సింగం రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి పల్లంరాజును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పల్లంరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయిందని తిరిగి కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర, శ్రీదేవి, సైదా, నాసిర్, పవన్, కాంగ్రెస్ పార్టీ మదనపల్లి కన్వీనర్ లీలా, శ్రీనివాసులు, తంబళ్లపల్లె నియోజకవర్గ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించండి

**కౌన్సిల్‌మీట్‌లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి**



**మదనపల్లె, జనవరి 30 ప్రభాతవార్త :**

ప్రభుత్వం పేదల వైద్యసేవలకు అందిస్తున్న ఆరోగ్యశ్రీపై ప్రజలకు అవగాహన కల్పించాలని కౌన్సిల్‌మీట్‌లో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. మంగళవారం కౌన్సిల్‌హాలులో ఛైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. తొలుత ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో ఆరోగ్యశ్రీ కింద పేదలకు ప్రభుత్వం వైద్యంకుగానూ రూ.5లక్షలు ఖర్చు చేసేది అలాంటిది ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ కింద వైద్యం పొందిన వారికి రూ.25 లక్షల వరకుపెంచారన్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి వైద్యం కోసం ఆరోగ్యశ్రీ కింద చేపట్టే సేవల గురించి కౌన్సిలర్లు వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించి మెరుగైన వైద్యం పొందేందుకు సహకారం అందించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. అనంతరం వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాంలు మాట్లాడుతూ వచ్చే వేసవిలో ప్రజలు నీటితో ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అందుకుగానూ పైపులైన్లు, బోర్లు డ్రిల్లింగ్ చేపట్టాలన్నారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ నివారణకు కూడా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. అజెండాలో పేర్కొన్న అంశాలపై చర్చించి కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, పాల్ చంద్రశేఖర్, మేస్త్రీ శ్రీనివాసులు, ఖాజా, కరీముల్లా, ప్రసాద్, ఈశ్వర్‌నాయక్, వసీం, భాను, పర్జానా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మలితోటి నరేష్

**పీలేరు, జనవరి 30 ప్రభాతవార్తః**



జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ నూతన కమిటీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నూతన విభాగ కమిటీలను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన వెలువడింది. మంగళవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు మీదుగా కలికిరి మండలం అద్దవారిపల్లెకి చెందిన మలతోటి నరేష్‌ని అన్నమయ్య జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగానికి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా మలితోటి నరేష్ మాట్లాడుతూ తనకు ఈపదవి రావడానికి సహకరించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సహదేవరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈపదవి కట్టబెట్టినందుకు రుణపడి ఉంటానని పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 30 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని టోల్‌గేటు వద్ద ఉన్న గాంధీజి విగ్రహానికి వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు చలపాటి హరినాథ్, రైల్వేకోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్, ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు మేడా వెంకటసుబ్బయ్య, కలపాటి శ్రీధర్, పెదబల్లె శరత్‌తో పాటు ఆర్యవైశ్యులు పాల్గొని గాంధీజి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఆశయాలను నెరవేర్చేవిధంగా యువత నడుచుకోవాలని వారు అన్నారు. గాంధీజి కలలుగన్న స్వరాజ్యాన్ని సంపాదించుకునేవిధంగా ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు పేర్కొన్నారు.

## పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**పీలేరు,జనవరి 30 ప్రభాతవార్తః**



అప్పుల బాధ తాళలేక ఫోటో గ్రాఫర్ పురుగుల మందుతాగి మృతిచెందిన సంఘటన పీలేరు పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై నరసింహుడు కథనం మేరకు వివరాలు పట్టణంలోని స్థానిక సదుం రోడ్డుకు చెందిన ఎస్.నూర్‌అలీ(30) అలియాస్ గిడ్డు పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నూర్‌అలీ మృతి చెందాడు. ఈ మేర ఎస్సై నరసింహుడు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారతరత్న అవార్డు గ్రహీతకు ఘనంగా నివాళులు

**మదనపల్లె, జనవరి 30 ప్రభాతవార్త :**



బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత కతారి ఠాగూర్‌కి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట నాయిబ్రాహ్మణసంఘం కమ్యూనిటి భవనం నందు ఆ సంఘం అధ్యక్షులు మణి ఆధ్వర్యంలో కతారి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజంపేట బిజెపి ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన ఠాగూర్ జీవితం అందరికి ఆదర్శమన్నారు. రాజ్యాంగమే తమ జీవిన విధానంగా మార్చుకొని దేశంలోని తొలిసారిగా బిసిలకు 26శాతం రిజర్వేషన్లు, సంపూర్ణ మద్యపాన నిషేదం అమలుపరిచిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్, డాక్టర్ అజంతుల్లాఖాన్, నాయిబ్రాహ్మణ నాయకులు శంకర్, సదాశివ, క్రిష్ణమూర్తి, గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడడం ఖాయం

**జనసేన నాయకులు రామాంజనేయులు**

**మదనపల్లె, జనవరి 30 ప్రభాతవార్త:**



వచ్చే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా పోటీ చేసి గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన ప్రచారం మంగళవారం నాటికి 50రోజులు పూర్తియిన సందర్భంగా శ్రీక్రిష్ణదేవరాయ సర్కిల్‌లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాన్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి కార్యకర్తలను ఉత్తేజపరచడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించి ప్రజలకు సుస్థిరమైన పాలన, నీతివంతమైన నిజాయితీ పరిపాలన పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ జనసేన పార్టీని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి దారం అనిత, మల్లిక, రూప, జయమ్మ, పద్మావతి, దారం హరిప్రసాద్, రఘునాథ్, ఆకుల శంకర్, అశ్వర్థరాయల్, చంద్రశేఖర్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో జ్ఞానాంబికా విద్యార్థులు ప్రతిభ

**మదనపల్లెక్రైం, జనవరి 30 ప్రభాతవార్త :**



తిరుపతిలో ఎస్‌వి యూనివర్శిటి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ యూనివర్శిటి క్రీడాపోటీల్లో జ్ఞానాంబికా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ గురుప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందమీటర్ల పరుగుపందెంలో రుచిత బంగారు పతకం, 200మీటర్ల పరుగుపందెంలో రజత పథకం సాధించారన్నారు. రిలే పరుగుపందెంలో రుచిత, మానస, సుజిత, కీర్తనలకు రజత పథకం సాధించారన్నారు. జావలిన్‌త్రో పోటీల్లో సుమంత్ రజత పతకం, 1500మీటర్ల పరుగుపందెంలో పద్మశ్రీ రజత పతకం సాధించిందన్నారు. ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాల్గొని కబడ్డి, క్రికెట్‌లో విజేతగా నిలిచారన్నారు. ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను కరస్పాండెంట్ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, పీడి శరత్‌నాయక్‌లు అభినందించారు.

## నంది పురస్కార గ్రహీతకు యూటీఎఫ్ ఘన సత్కారం

**పీలేరు,జనవరి 30 ప్రభాతవార్తః**



జాతీయ స్థాయి నంది పురస్కార గ్రహీత పాత్రికేయులు అంతర్జాతీయ బహుబాషా నాటక రంగ కళాకారులు ఖాదర్‌బాషాను యూటీఎఫ్ పీలేరు డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కావలిపల్లె ప్రాథమిక పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డి, జిల్లా నాయకులు శివారెడ్డి, అక్రంబాషా మాట్లాడుతూ ఖాదర్ బాషా ఓవైపు పత్రికా రంగంలో పాత్రికేయుడిగా పనిచేస్తూ మంచి కథనాలతో పాఠకులను మరో వైపు కళాకారుడిగా సాంస్కతిక రంగంలో అత్యుత్తమ అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అందరి మన్ననలు అందుకుంటున్నారన్నారు. ఆయన సుగణమని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు అందుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, వేణుగోపాల్, కష్ణమూర్తి, సుబ్రమణ్యం, విశ్వనాధరెడ్డి, కుమారరాజ, రహంతుల్లా, సుధాకర్, భాస్కర మునిరత్నం, కళాకారులు సురేష్, సుహేల్, కీర్తి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## ములకలచెరువులో గంజాయి సీజ్

**పోలీసు అదుపులో స్మగ్లర్లు**

**ములకలచెరువు, జనవరి 30 ప్రభాతవార్త :**

ములకలచెరువు మండలం మద్దినాయునిపల్లె పంచాయితీ వద్ద సంద్రడివిలో ములకలచెరువు పోలీసులు మంగళవారం 50కిలోల గంజాయి బస్తాలను సీజ్ చేసినట్లు సమాచారం. వివరాలిలావున్నాయి. మంగళవారం మద్యాహ్నం అడవిలో గంజాయి బస్తాలను ఓ కారులో లోడ్ చేస్తుండగా, పక్కనే పొలం పనులు చేఉకుంటున్న రైతులు, పవువులు కాపర్లు వారి వద్దకు కారులో బస్తాలు ఏంటని ప్రశ్నించారు. దీంతో గంజాయి బస్తాలను అక్కడే వదలి వెళ్ళి కారులో స్మగ్లర్లు పరారయ్యారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ గాయత్రి హుటాహుటిన సంద్రడని ప్రాంతానికి వెళ్ళి గంజాయి బస్తాలను స్వాధీనం చేసుకొన్నారు. పరారైన వారి కోసం గాలింపు చేర్యలు చేపట్టారు. గత కొన్నేళ్ళుగా ఈ స్మగ్లింగ్ వ్యాపారం జరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## ఎర్రమద్దివారిపల్లె ఎస్‌సికాలనీలో సివిల్‌రైట్స్ సమావేశం

**కురబలకోట, జనవరి 30 ప్రభాతవార్త :**



పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. మంగళవారం మండలంలోనే ఎర్రమద్దివారిపల్లె ఎస్‌సి కాలనీలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సివిల్‌రైట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అంటరానితనం, కులవివక్షతపై టి దుకాణాలు, హోటల్స్‌లో రెండు గ్లాసుల పద్దతిపై, తాగునీటి కుళాయిల వద్దన వివక్షతను గురించి చర్చించారు. స్మశాన స్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా చూడాలని ఆ గ్రామ విఆర్‌ఓకు సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందుతున్నాయా లేదని ఎంపిపి, తహశీల్దార్‌లు ఆరా తీశారు. తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఆర్ఐ సుగుణ, మట్లివారిపల్లె విఆర్‌ఓ ముజీబ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల సెక్రటరీగా ఎన్‌వి.రమణారెడ్డి

**కురబలకోట, జనవరి 30 ప్రభాతవార్త :**



ఏపి ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంటు అసోసియేషన్ సెక్రటరీగా గోల్డన్ వ్యాలీ విద్యాసంస్థల అధినేత ఎన్‌వి.రమణారెడ్డి ఎంపికయ్యారు. విజయవాడలోని అసోసియేషన్ కేంద్ర కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగి వివిఐటి కళాశాల ఛైర్మెన్ వాసురెడ్డి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా పెద్దిరెడ్డి మధుసూదన్‌రావు, కోశాధికారి గ్రంధి సత్యనారాయణరావులను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక కళాశాలల అభివృద్ధి, ప్రమాణాలు మెరుగుకు కృషిచేస్తానని తెలిపారు. ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణతో సమన్వయం చేసుకొని కాలేజ్‌లు ఆర్తికంగా మెరుగుపేడేలా చూస్తామన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 48మంది ఎంపిక

**కురబలకోట, జనవరి 30 ప్రభాతవార్త :**



విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, ఎంబిఏ విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 48మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి తెలిపారు. చెన్నైకు చెందిన ఎంఆర్‌వి టెక్నాలజీ కంపెనీ నిర్వహించిన ఈ ప్రాంగణ ఎంపికల్లో ఎంబిఏకు చెందిన 32మంది బిటెక్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమణారెడ్డి, ప్లేస్‌మెంటు ఆఫీసర్ కేదార్‌గౌరవ్, కంపెనీ ప్రతినిధి గణేష్ అధ్యాపకులు అభినందించారు.

## విశాఖపట్నం డీపీటీఓ నిరంకుశ పాలనపై కార్మికుల నిరసన

**పీలేరు, జనవరి 30 ప్రభాతవార్తః**



స్థానిక డిపో కార్యాలయం ఎదుట మంగళవారం ఎన్‌ఎమ్‌యూ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నం డీపీటీఓ(ఆర్టీసీ) నిరంకుశ పాలనకు కార్మిక వ్యతిరేక విధానాలకు నియంతత్వ అప్రజాస్వామిక పోకడలకు , కక్షసాధింపు చర్యలకు వ్యతిరేకంగా విశాఖ జిల్లా ఎన్‌ఎంయూఏ నాయకులను అక్రమంగా అరెస్టుచేయడాన్ని ఖండిస్తూ సమస్యల పరిష్కారానికి విశాఖ జిల్లా స్థాయిలో జరుగుతున్న ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పీలేరు డిపో నందు రెండవ రోజు దర్నా నిర్వహించారు. 30న మంగళవారం ఉదయం మొదటి డ్యూటీ నుంచి ఎన్‌ఎంయూఏ ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై డిపో కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి పీఎస్‌ఎంరాజు , డిపో ప్రెసిడెంట్ సీవీరమణ, నాగరాజు, ఆదినారాయణ, సుబ్బరామయ్య, సురేంద్ర, రఘు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.

## జడ్పీహైస్కూల్‌కి జాతీయ హరిత పాఠశాల అవార్డు

**పీలేరు, జనవరి 30 ప్రభాతవార్తః**



వాల్మీకిపురం మండలం గ ం డ బో య ు న ప ల్లె జడ్పీహైస్కూల్‌కి న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ సైన్సు అండ్ ఎన్విరాన్మెంట్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి నిర్వహించిన గ్రీన్ స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా దేశంలోనే ఉత్తమంగా నిలిచినందుకు ల్యాండ్ మేనేజ్‌మెంటు అవార్డును ప్రధానం చేశారు. నేషనల్ గ్రీన్ స్కూల్ ప్రోగ్రామ్‌లో భాగంగా పాఠశాల ఆవరణంలో ఉన్న స్థలంలో 6 సంవత్సరాల నుంచి 1.75 ఎకరాలలో మియావాకిమిని ఫారెస్టుని పెంచుతున్నారు. ఈ కార్యక్రమం న్యూఢిల్లీ లోధిరోడ్డులోని స్టెయిన్ ఆడిటోరియంలో జరిగింది. పాఠశాల హెచ్‌ఎం రెడ్డిమోహన్, గ్రీన్ టీచర్ కిశోర్‌కుమార్, ఎన్‌జీసీ విద్యార్థులను ఎన్‌జీసీ డైరెక్టర్ స్రవంతి, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం, ఉప విద్యాశాఖాధికారి వరలక్ష్మి, రాష్ట్ర ఎన్జీసీ కోఆర్డినేటర్ నీలకంఠ,రవీంద్ర రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరేంవారిపల్లె ఎస్టీ కాలనీలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమం

**పీలేరు, జనవరి 30 ప్రభాతవార్తః**



మండలంలోని అగ్రహారం పంచాయతీ ఆరేంవారిపల్లె ఎస్టీ కాలనీ నందు మంగళవారం తహశీల్దారు ధనుంజయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలు పూర్తిచేసిన తరువాత పట్టాలు మంజూరు చేస్తామని గ్రామ వీఆర్వో, హౌసింగ్ అధికారులు కాలనీవాసులకు చెప్పడంతో ఏడుగురు కాలనీ వాసులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టి ఇంటి నిర్మాణ పనులు పూర్తికావస్తున్న ఇంతవరకు సంబంధిత అధికారులు పట్టాలు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్త పరిచారు. కాలనీ నందు రెండు వీధులకు కరెంటు లైను లేక కటిక చీకటిలో ప్రజలు జీవిస్తున్నారని, నీటి సమస్య ఎక్కువగా ఉందని సంబంధిత అధికారులు ఈకాలనీకి ప్రత్యేకంగా బోరు వేసి ట్యాంకు ఏర్పాటుచేయాలని కోరారు. హౌసింగ్ అధికారులు ఇంటి నిర్మాణాలు పూర్తైన బిల్లులు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కాలనీలో ఒక వీధికి పూర్తిగా రోడ్డు వేయకుండా ఇంకొక వీధిలో వీధికి సగభాగం వరకు రోడ్డు వేసి మిలిగిన భాగం ఎందుకు వేయలేదని సంబంధిత అదికారులపై ధ్వజమెత్తారు. కాలనీ వాసులు ఎవరైనా మరణిస్తే చెరువు గడ్డన వేసి కార్యక్రమాలు చేస్తున్నారని కావున స్మశానాన్ని వాటికకు స్థలాన్ని చూపించాలని సంబంధిత అదికారులను కోరారు. రాష్ట్ర గిరిజన సమైక్య నాయకులు కిల్లా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈపంచాయతీలో ఎస్టీ కాలనీ ఉందా అని ఎవరు గుర్తించడం లేదని ఎవరికి తెలియదని కావున కాలనీకి చెంచులక్ష్మి కాలనీగా నామకరణం చేయాలని, ఇల్లులేని వారికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, ఎస్సై రమణ, ఏపీఓ మహేశ్వర్, ఏఓ రమాదేవి, ఎంపీటీసీ అమరనాథ్‌రెడ్డి అధికార యంత్రాంగం బాస్ నాయకులు, మల్లికార్జున , గండికోట వెంకటేష్, నాయకులు మల్లికార్జున, సురేంద్ర, ఆనంద్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శివానందలహరి రెడ్డికి లలిత కళాభిరామ పింఛ సంస్థ సన్మానము

**బద్వేలు రూరల్, జనవరి30 (ప్రభాతవార్త ):**



బద్వేలు పట్టణానికి చెందిన శివానందలహరి రెడ్డికి లలిత కళాభిరామ పింఛ సంస్థ సన్మానము చేయడం జరిగింది. జ్రాతీయ స్థాయిలో పేరొందిన కళారత్న గొల్లపల్లి జయన్న తమ తల్లిదండ్రుల జ్ఞాపకారం ప్రతిభావంతులైన ఏపీ, తెలంగాణా రాష్ట్రాలలోని కళాకారులను గుర్తించి సన్మానించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా బద్వేలు వాస్తవ్యుడైన డాక్టర్ శివానందలహరి రెడ్డికి సైన్స్ అండ్ టెక్నాలజీ రంగానికిసంబంధించి సన్మానించడం జరిగింది. 19 వార్షిక పురస్కార సభలో ముఖ్య అతిథి త్రిపురనేని హనుమాన్ చౌదరి చేతులమీదుగా జ్ఞాపికను అందజేయడం జరిగింది.

## ఓర్వలేక ప్రతిపక్షాలపై అక్రమ కేసులు

**పీలేరు, జనవరి 30 ప్రభాతవార్తః**



రాష్ట్రంలో తెదేపా గెలుపే లక్ష్యంగా చంద్రబాబు చేపట్టిన సభలకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై అక్రమ కేసులు నమోదు చేస్తుందని రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో తెదేపా కార్యాలయంలో తెదేపా శ్రేణులు మీడియా సమవేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కక్షసాధింపు చర్యలతో తెదేపా ప్రముఖ నాయకులతో పాటు ఆఖరికి ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చసి 52 రోజులు పాటు చేయని తప్పుకు శిక్ష అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేయగా వైసీపీ ప్రభుత్వానికి చుక్కెదురైందన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ భూముల పట్టాదారు చట్టం రద్దుచేస్తూ అన్యాక్రాంతం అయిన భూములను యజమానులకు అప్పగించేందుకు సిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మద్యం దరలు తగ్గించి నాణ్యమైన మద్యం విక్రయిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షులు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి,జయచంద్రారెడ్డి, స్పోర్ట్సు మల్లి, ప్రముఖనేత కొత్తపల్లె శ్రీనాథ్‌రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, మండల తెలుగుయువత అద్యక్షులు రియాజ్, కేజీఎన్ రెడ్డిబాషా, రమణారెడ్డి, సుబ్బయ్య, అప్పస్వామి, కష్ణయ్య, భాస్కర, వెంకటేష్, శ్రీరాములు, రెడ్డిముని, గురుమోహన్, సురేష్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో క్రీడాస్ఫూర్తి ఎక్కువ

**కడప డిఇఒ రాఘవరెడ్డి**

**రాజంపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణంలో జరుగుతున్న జాతీయస్థాయి అండర్-14 కబడ్డీ పోటీల్లో లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. మంగళవారం రాత్రి 8 గంటల నాటికి లీగ్‌మ్యాచ్‌లన్నీ ముగియడంతో బుధవారం ప్రీ క్వార్టర్ ఫైనల్స్, క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లు నిర్వహిస్తామని ఎస్‌జిఎఫ్ రాష్ట్ర సెక్రటరి భానుమూర్తిరాజు వెల్లడించారు. 3వ రోజు పోటీలను కడప డిఇఒ రాఘవరెడ్డి, సర్వశిక్ష అభియాన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్‌లు పరిశీలించారు. అలాగే రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య పోటీలను పరిశీలించారు. వివిధ రాష్ట్రాల క్రీడాకారులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు కూడా పోటీలను పరిశీలించి పలువురు క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ పోటీలను చూసేందుకు కూడా రాజంపేటలో ప్రజలు బాగా హాజరవుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. క్రీడా స్ఫూర్తితోనే వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు సంతోషంగా పాల్గొంటారని పేర్కొన్నారు. రాజంపేట ప్రజలకు క్రీడా స్ఫూర్తి ఎక్కువ అని పేర్కొన్నారు. జాతీయ కబడ్డీ పోటీల్లో 3వ రోజు తమిళనాడు - తెలంగాణ రాష్ట్ర జట్ల మధ్య జరిగిన మ్యాచ్ టోర్నమెంట్‌కే హైలెట్‌గా నిలిచింది. ఇరుజట్ల బాలికలు నువ్వా నేనా అన్నట్లు తలపడ్డారు. ప్రతి పాయింట్‌కు ఉత్కంఠ కనిపించింది. చివరకు ఇరుజట్లు 56 పాయింట్లు సాధించడంతో మ్యాచ్‌ను రెఫరీలు 'టై'గా ప్రకటించారు. అలాగే గుజరాత్ - మధ్యప్రదేశ్ జట్ల జరిగిన మ్యాచ్ కూడా హోరాహోరీగా జరిగింది. 4 పాయింట్ల తేడాతో గుజరాత్ విజయం సాధించింది. అలాగే చత్తీస్‌ఘడ్ జార్ఖండ్ జట్టుపై విజయం సాధించగా, గోవాపై విద్యాభారతి జట్టు విజయం సాధించింది. హిమాచల్‌ప్రదేశ్ 51 పాయింట్ల తేడాతో చండీఘర్‌పై ఘనవిజయం సాధించింది. కర్ణాటకపై రాజస్థాన్ 13 పాయింట్లతో గెలిచింది.

## ఆసుపత్రుల భవనాలపై చర్యలు తీసుకోవాలి

**బివైఎస్ నాయకులు కమీషనర్‌కు ఫిర్యాదు**

**మదనపల్లె, జనవరి 30 ప్రభాతవార్త :**



పట్టణంలో కమర్షియల్ బిల్డింగ్ కోటాలో నిర్వహించాల్సిన ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రులు రెసిడెన్సియల్ కోటాలో నిర్వహిస్తున్నారని బివైఎస్ అధ్యక్షులు పునిత్ తెలిపారు. వీటిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమీషనర్ ప్రమీలకు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 95శాతం ప్రైవేటు ఆసుపత్రుల బిల్డింగ్స్ రెసిడెన్సియల్ కోటాలో నిర్వహిస్తున్నారని ఇలా నిర్వహించడం వల్ల ఆసుపత్రులకు కావాల్సిన వసతులు, జాగ్రత్రలు లేకుండా, మున్సిపల్ అధికారుల అనుమతులు లేకపోవడంతో చాలా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయన్నారు. రెసిడెన్సియల్ కోటాలో ఆసుపత్రులను నిర్వహిస్తుండడం వల్ల మున్సిపల్ ఆదాయానికి గండి పడుతుందన్నారు. గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆసుపత్రుల వ్యర్థాలను మున్సిపల్ వాహనాలకు అందించకుండా కోమిటివానిచెర్వు పరిసర ప్రాంతాల్లో వేయడం వల్ల వ్యర్థాలన్నీ కుళ్ళడం దుర్వాసనలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు హరీష్, చిరు, ఇమ్రాన్, శ్రీధర్, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అనాథశవానికి వివేకానంద ఫౌండేషన్ వారి అంత్యక్రియలు

**బ్రహ్మంగారిమఠం, జనవరి 30 ప్రభాతవార్త :**



మండలంలో పులివెందుల ప్రాంతానికి చెందిన సుబ్బారెడ్డి (80) అనే వృద్దుడు ఊరూరా తిరుగుతూ బిక్షాటన చేసుకుని జీవించేవాడు. గత రెండు రోజుల నుంచి ఎద్దులాయపల్లె గ్రామ శివారులో ఉన్న శివాలయానికి చేరుకున్నాడు. సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించాడని గ్రామస్థులు పోలీసులకు సమా చారం అందించగా మంగళవారం శశానికి పంచనామా చేసిన పోలీసులు, వివేకానంద ఫౌండేషన్ సంస్థ వారికి తెలియజేయగా ఆ ఫౌండర్ పాపిజెన్ని రామక్రిష్ణారెడ్డిక ఈ మృతదేహాన్ని అప్పగించారు. ఎద్దులాయపల్లె గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించడానికి అవకాశం లేకపోవడంతో వివేకానంద ఫౌండేషన్ వైకుంఠరథంలో కాశినాయన మండలంలో ఓబుళాపురం సమీపంలో ఉన్న వివేకా నంద సేవాశ్రమం వద్దకు తీసుకువెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించామని ఫౌండర్ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో సంస్థ ప్రతినిధులు వెంకట సురేష్, సుంకే వెంకటేశ్వర్లు, చిన్ని , సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో క్రీడాస్థలం పరిశీలన

– ఈఈ మురళీధర్

రామాపురం, జనవరి 30, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో క్రీడా స్థలాన్ని మంగళవారం సమగ్ర శిక్ష టీం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళీధర్ ఏఈ జిలానీ బాషాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలకు క్రీడా మైదానం లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాని శ్రీపథకం కింద మైదానానికి నిధులు మంజూరయ్యాయని ఆయన అన్నారు. ప్రస్తుతం మైదానం తయారు చేసుకునే దానికి లక్ష రూపాయలు నిధులు మంజూరైందని మిగిలిన మొత్తం కూడా అంచనా ప్రకారంగా నిధులు మంజూరవుతాయన్నారు. త్వరలో మైదానాన్ని క్రీడా మైదానంగా తయారు చేస్తామన్నారు. ఈ మైదానంలో బాస్కెట్ బాల్ కోర్టు, కబడ్డీ కోర్టు, ఖోఖో కోర్టు, వాలీబాల్ కోర్టు క్రీడలకు స్థలాన్ని తయారు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పిల్లలు ఆడే దానికి సరిగ్గా మైదానం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌కేఎండీ అఫ్రోజ్ బేగం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పీఎం శ్రీ నిధులతో క్రీడా మైదానంగా సుమారు 500 మంది పైగా బాలబాలికలు 6 నుంచి ఇంటర్ వరకు బాలికలకు వసతి గృహం కూడా ఉందని ఆమె వారి దృష్టి తీసుకెళ్లారు. ప్రస్తుతం లక్ష రూపాయలు నిధులతో క్రీడా మైదానం ప్రారంభం చేసి ఇంకా మైదానం తయారు కొరకు అంచనా వేస్తున్నామని ఈ మొత్తం పీఎం శ్రీ నిధులను కేంద్రం పంపిస్తుందని వారన్నారు.

## సైన్స్ ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 30, ప్రభాతవార్త:



సైన్స్ ద్వారా పిల్లల్లో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఏపీ మోడల్ స్కూలు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. డిసెంబరు నెలలో నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు నేషనల్ వైడ్ నిర్వహించారు. ఈ పోటీ పరీక్షల్లో ఏపీ మోడల్ స్కూలు విద్యార్థులు పాల్గొని 9 మంది ప్రతిభ కనబరచడం జరిగిందని విద్యార్థులను అభినందించారు. సైన్స్ పట్ల విద్యార్థులు మక్కువ చూపాలన్నారు. అనంతరం పలు పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 4వ విడత వైఎస్ఆర్ ఆసరా సంబరాలు

పెండ్లిమర్రి, జనవరి 30, ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం అధికారులు ఏర్పాటు చేసిన 4వ విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకువచ్చిన ఏకైక సీఎం జగన్ అని ఎమ్మెల్యే కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. లబ్ధిదారులకు వైఎస్ఆర్ ఆసరా చెక్కును అందజేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బాలయ్య, ఎంపీపీ వరలక్ష్మి, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్ రెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ రఘునాథ్‌రెడ్డి, ఏపీఎం వెంకటేశ్వరరావు, సీసీలు, సర్పంచులు నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం చిన్నారులకు బెడ్‌షీట్లు పంపిణీ

వేంపల్లె, జనవరి 30, ప్రభాతవార్త ః



వేంపల్లెలోని భవిత కేంద్రంలోని దివ్యాంగులకు చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో2 స్టాలిన్ ఐజాక్ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల పట్ల దాతల దాతృత్వం మరువలేనిదన్నారు. చైతన్య మహిళా మండలి ప్రెసిడెంట్ రామాంజనమ్మ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు బెడ్‌షీట్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సెక్రెటరీ ప్రసన్నకుమారి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ అధ్యక్షులు నాగన్న, టీచర్ మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు. టంగుటూరి వెంకటనారాయణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి నిర్మల మిక్సీ ఇన అందించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ యశోద, సుజాత, ఫిజియోథెరపిస్టు ఆనంద, సీఆర్పీలు నాగరాణి, కల్యాణి, సూర్యకుమారి, ఎంఐఎస్ అబ్దుల్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం.. ఆంధ్రాలో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు

వేంపల్లె, జనవరి 30, ప్రభాతవార్త ః



నియోజకవర్గస్థాయి ఆడుదాం.. ఆంధ్రా క్రీడాపోటీల్లో వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. మంగళవారం పులివెందులలో జరిగిన ఖోఖో పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. అలాగే గెలుపొందిన విద్యార్థులను కరస్పాండెంట్ అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రోత్సాహక మెమెంటో, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బి.చేతన్‌రెడ్డి, బి.చైతన్యరెడ్డి, పీఈటీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

పులివెందుల రూరల్, జనవరి 30, ప్రభాతవార్త ః



ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పులివెందుల మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు ప్రసాద్, పులివెందుల సీఐ బాలమద్దిలేటిలు పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పులివెందులలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్, వాహనాలలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కిప్పింగ్ పోటీల్లో మైదుకూరు విద్యార్థులకు పథకాలు

మైదుకూరు జనవరి 30, ప్రభాత వార్త :



పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జనవరి 28, 29 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి స్కిప్ రోపింగ్ పోటీలలో మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ప్రతిభ కనపరచి పథకాలను, ప్రశంస పత్రాలను సాదించారు. పంతోమ్మిదేళ్ల లోపు వయసున్న భాలుర విభాగంలో ఏస్. మహమ్మద్ భాషా, ఏస్. ఆరిఫ్, హరీశ్వర్ అనే విద్యార్థులు పథకాలకు సాదించారు. అలాగే 14,17 ఏళ్ల విభాగాలలో పృద్వీరాజ్, సి. లతీఫ్, సోహెల్, రీహాన్ లనే విద్యార్థులు కూడా ప్రశంస పత్రాలు పోందారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపేందుకు శిక్షణనిచ్చిన పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు వి.చంద్రావతి, వినోనియా రాణిలను ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాద్యాయురాలు ఎం.రమాదేవి, పాఠశాల ఉపాద్యాయిని, ఉపాద్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఉపాధిహామి పనులు రైతులకు ప్రయోజనకరంగా ఉండాలి

రాజుపాళెం, జనవరి 30, ప్రభాతవార్త.



గ్రామీణ ఉపాధి హామి పథకంలో చేపట్టె పనులు రైతులకు ఉపయోకరంగా ఉండాలని, రైతుల వ్యసాయ పనులు ఉన్నపుడు ఉపాధిపనులు పెట్టి వ్యవసాయంనకు ఆటంకం కల్గించరాదని మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి అన్నారు. మండల సర్వసభ్యసమావేశం మంగళవారం మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యసాయం ఈఏడాది నష్టం మిగిల్చినదని సాగుచేసిన పంటలు దిగుబడి సరిగాలేవని, సాగుచేయుటకు సిద్దం చుసుకొన్న పొలం విత్తనాలు వేయలేక కొందరు ఉన్నారని వారిని ధృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతిరైతును ఆదుకోవాలని తెలిపారు. మైలవరం కాలువ నీరువిడుదలతో రభీచివరిదశలో నువ్వులు, కొర్ర, శెనగ, మినుమ తదితర పలురకాలపంటలు సాగుచేసి కష్టాలు ఎదుర్కోంటున్నారు. ఉపాధిహామి పనులు మొదలు పెడితే వ్యవసాయపనులకు ఆటంకం కల్గుతుందని ఫిబ్రవరి చివరిదాకా రైతుపనులు ఉంటాయని మార్చి నెలలో అయితే అటు రైతులకు ఇటు కూలీలకు బాగుంటుందని తెలిపారు. గ్రామలలో గ్రీన్‌అంబాసిడర్లు లేక పారిశుధ్యం పనులు చేయక మురుగు, కసువు పేరుకు పోతున్నదని వాటిని తొలగించుటకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని పంచాయితీలలో ఆదాయం లేదని ప్రభుత్వంమే పారిశుధ్యంనకు నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని తెలిపారు. ఎంపిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆడుదాంఆంధ్రా పోటీలలో నియోజకవర్గంస్థాయిలో విజేతలుగా నిలిచి జాల్లాస్థాయికి ఎంపికైన కబాడీ, కోకో, వాలీబాల్ జట్టు సభ్యులను సభలో అభినందించారు. ఈకార్యక్రమంలోఎంపిడిఓ వెంకటరెడ్డి, తాసిల్దార్ ఇందిరారాణి, ఇఒపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్, ఏఓ శివరామ క్రిష్ణారెడ్డి, ఏపిఓ లక్ష్మీనారాయణ, ఎంపిటిసి సభ్యులు శజనాగిరెడ్డి, దస్తగిరి, సుభాషిణి, ప్రభావతి, ప్రవళ్ళిక, సర్పంచ్‌లు మహబూబ్‌బాష, శ్రీనివాసులరెడ్డి, కరుణమ్మ, ఏఇ వేణుగోపాల్, శేఖర్, జాన్‌సన్, రాజారామ్మోహన్‌రెడ్డి, ఎంఇఓ రామస్వామి తదితరులు పాల్గోన్నారు.

## ప్రజాసంక్షేమం రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు, జనవరి 30, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘంలోని స్థానిక శ్రీనివాస్‌నగర్‌లో మంగళవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ డా.జీవిప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మోనికారెడ్డి, సోదరి హరితారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అందుకు సంబంధించిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ గోలె, కోగటం నాయబ్, కరీముల్లా, గఫార్, నూర్, తాటిశ్రీనివాసులుయాదవ్, ఆవుల దస్తగిరయ్య, పట్నం మాబాష, గగ్గుటూరి గౌస్‌మొహీద్దీన్, పుల్లారెడ్డి, నరసింహారెడ్డి, కమాల్‌బాష, ద్వారకానగర్ కిట్టు, సుధాకర్‌యాదవ్, శ్రీనివాసులరెడ్డి, ఆచార్లకాలనీ మార్తల ప్రతాప్‌రెడ్డి, హోటల్ మధు టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చిన్నారిపై అఘాయిత్యం చేసిన నింధితున్ని కఠినంగా శిక్షించాలి

– ఆడబిడ్డలకు ఈ ప్రభుత్వంలో ఏ మాత్రం రక్షణ లేదు

– దిశా చట్టం ఎక్కడ జగన్‌రెడ్డి ?

రాయచోటి, జనవరి 30, ప్రభాత వార్త :



గాలివీడు మండలం కమలామర్రి గ్రామంలో ఐదు సంవత్సరాల చిన్నారిపై జరిగిన అఘాయిత్యం నా మన సును కలిచి వేసిందని, ఈ దారుణానికి పాల్పడిన నింధి తున్ని వెంటనే కఠినంగా శిక్షించాలని, ఆడ బిడ్డలకు ఈ ప్రభుత్వంలో రక్షణ పూర్తిగా కరువైయిందని, ఏం జగన్‌మోహన్‌రెడ్డి నువ్వు తెచ్చిన దిశ చట్టం ఏమైందని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ఈ ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అసలు మానవత్వం మంట కలిసిపోయేలా ఒక మానవ మృగం ఒక పసిపాపపై అత్యాచారానికి పాల్పడడం నన్ను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఈ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు చిన్న పిల్లలకు కూడా రక్షణ పూర్తిగా కరువైయిందని, జగన్‌రెడ్డి ఆయన మంత్రులు ఏమైయ్యార ని, ఈ సంఘటనపై మాట్లాడాలని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు అత్యాచారాలు హత్యలు పరిపాటిగా మారాయని, దీనంతటికీ కారణం చట్టాల అమలులలో ఉన్న లోపాలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేసే పాల కులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అశ్లీల సాహిత్య ము, వెబ్సైట్లు, మాదకద్రవ్యాలు వీటన్నింటిని పూర్తి స్థాయిలో నిషేధించాలని డిమాండ్ చేశారు. పై వాటి విషయంలో కఠినంగా వ్యవహరించినట్లయితే నేరాల ను అదుపు చేయచ్చుని తెలిపారు. అంతేకాక ఈ ఘాతుకానికిత పాల్పడిన ఆ దుర్మార్గనికి, ఆ మానవ మృగానికి సత్వరమే శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి శిక్షించాలనిత కోరారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయ కులు మహబూబ్ వలి, వేమిరెడ్డి సుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, మూగి శ్రీరాములు, కలాడి వినయ్ కుమార్‌రెడ్డిలు ఈ సంఘటనపై తీవ్రంగా ఖండించారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు

వీరబలి, జనవరి 30, ప్రభాత వార్త :



మహాత్మగాంధీజీ వర్ధంతి సందర్భంగా వీరబల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం. భానుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సీనియర్ నాయకులు వై. రామ్మోహన్‌రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, జయచంద్రారెడ్డి, మహిళా కమిటీ అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, వీరబల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి, గడికోట గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజారాజు, తెలుగుదేశం నాయకులు సీతారామరాజు, లక్ష్మారెడ్డి, వెంకట్రామిరెడ్డి, పవన్ కళ్యాణ్, రామకృష్ణంరాజు, భాస్కర్, హరి, వినయ్, చంద్రశేఖర్, కెఎంపల్లి రమణ, మంజునాథ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిసమస్యలపై దృష్టి సారించండి

– ఎంపీపీ సుధామాధురి

చిన్నమండెం, జనవరి 30(ప్రభాతవార్త):



వేసవికాలం ప్రారంభమౌతుంది.. మండలంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల అధ్యక్షురాలు సుధామాధురి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉన్నందున నీటిసమస్య ఉత్పన్నం అయ్యే పరిస్థితులు ఉన్నాయి. వాటిని అధిగమించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మల్లూరు సర్పంచ్ నజీర్‌బాషా మాట్లాడుతూ కొర్లిపల్లెలో అంగన్వాడీ సెంటర్ 2వ ఫ్లోర్‌లో నిర్వహిస్తున్నారని పిల్లలకు పైకి ఎక్కడానికి ఇబ్బందిగా ఉందని దానిని మార్చాలని తెలిపారు. ఆ విషయమై వెంటనే చర్యలు తీసుకుంటామని సూపర్‌వైజర్ సమాదానమిచ్చారు. అన్ని శాఖల అధికారులు ఆయా శాఖలలో జరుగు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటసుబ్బయ్య, ఈఓపీఆర్‌డీ పవన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శివారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీ, సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో 10 లక్షలతో డ్వాక్రా బిల్డింగ్

మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త



రాజంపేట పట్టణ పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళల సౌకర్యం కోసం కార్యాలయ ఆవరణంలోనే 10 లక్షలతో భవనాన్ని నిర్మించనున్నట్లు ఛైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఈ మేరకు కౌన్సిల్ సమావేశంలో భవన నిర్మాణానికి 10 లక్షలతో భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. దీంతో డ్వాక్రా సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. డ్వాక్రా మహిళలకు ప్రత్యేకంగా భవనాన్ని మంజూరు చేసినందుకు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల రీసోర్స్‌పర్సన్‌లు సమావేశమై మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. భవన నిర్మాణ పనులు వీలైనంత త్వరగా చేపడతామని పోలా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్లు దొంకా సూరి, సనిశెట్టి నవీన్‌కుమార్, పెనిగలపాటి పెంచలయ్యనాయుడు, ఐకెపి గోపినాథ్, రీసోర్స్‌పర్సన్‌లు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీజీకి ఘన నివాళులు

బద్వేలు రూరల్, జనవరి 30 ప్రభాతవార్త :



స్వాతంత్ర్య సమరయోధులలో భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ప్రత్యేక పోరాట పటిమతో పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ లాంటి మహనీయుల సేవలను మరువలేమని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, గౌరవాధ్యక్షులు పీవిఎన్. ప్రసాద్, వాసవిక్లబ్ మాజీ అధ్యక్షులు చాటకొండు వెంకటసుబ్బయ్య, కొండపల్లి సుభాష్ కుమార్‌లు అన్నారు. మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మైదుకూరు రోడ్, పోరుమామిళ్ల రోడ్ల లోని మహాత్మా గాంధీజీ కాంస్య విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశానికి ఆంగ్లేయుల పాలన నుండి అహింసావాదంతో స్వాతంత్ర్యాన్ని సంపాదించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అన్నారు. మహాత్మా గాంధీజీ సంకల్ప శక్తితో స్వాతంత్ర్య పోరాట యోధులందరినీ ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించారన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించారన్నారు. దేశానికి పల్లె పల్లెలు పట్టుకొమ్మలని, పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధి అని గాంధీజీ సిద్ధాంతాన్ని వారు గుర్తు చేశారు. నేటి యువత జాతిపిత మహాత్మా గాంధీజీ సేవలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో పయనించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూటూరు వెంకట రవికుమార్, సముద్రాల సుబ్బారావు, సూరే వెంకటసుబ్బయ్య, భూషణం, మేదాహల్ భార్గవ్, కనమర్ల పూటి వినోద్, పెసల సుధాకర్, బెస్తవేముల శ్రీనివాసులు, జొన్నలగడ్డ సుధాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

### మహాత్మగాంధీకి నివాళులర్పించిన యువకులు :

మహాత్మగాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకుని పెసల నాగరాజ ఫౌండేషన్ అధ్యక్షులు ఓలేటి సురేంద్రకుమార్, భార్గవ్, వినోద్‌లతో పాటు పీఎన్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు పలువురు నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో పైడిమర్రి రామసుబ్బయ్య, శ్రీనివాసులు, కొలిశెట్టి సుబ్బారావు, సముద్రాల నారాయణ, చిన్న పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

జమ్మలమడుగు, జనవరి 30, ప్రభాతవార్త:



జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం తలమంచిపట్నం, కోణానంతపురం గ్రామాల్లో బాబూ స్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి పేద మధ్య తరగతి వారిని, నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందుల పాలు చేశారన్నారు. నిరుద్యోగులకు ఒక్క పరిశ్రమ తీసుకురాని ఘనత ఆయనకే దక్కిందన్నారు. పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కావాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, తోట బ్రదర్స్, పెద్ద సంజీవ, లక్ష్మణ్ నాయుడు, చిన్న సంజీవ, శ్రీనివాసనాయుడు, సాయి, నారాయణస్వామి, చెంగయ్య, ప్రసాద్, లక్ష్మయ్య, గంగన్న, వెంకట శివుడు, రాముడు, బాబుల్‌రెడ్డి, రామచంద్రుడు, సంజీవ, ఉమానాథ్, బాలుడు, సుబ్బయ్య, వీరేంద్ర, విష్ణు, ఆచారి, నాగశివుడు, వీంరేంద్ర, దినేష్, భాస్కర్, చంద్ర, నాగేంద్ర, శీను, గుర్రప్ప, వెంకట కృష్ణ, దేవగుడి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మహత్మ గాంధీకి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఘనంగా నివాళి

కడప వైద్యవిభాగం, జనవరి 30, ప్రభాతవార్త:



మహత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా కడప నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగా శ్రీనివాసరావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ శాంతియుతంగా దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడా సుదర్శన్, కడప వాసవీ హాస్టల్ అధ్యక్షులు తలుపుల రమేష్, కమిటీ సభ్యులు అదే విధంగా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చక్కటి వరం

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 30 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో గొప్పవరమని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక వైసిపి కార్యాలయంలో దాదాపు 10 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఎంతో ఉపయోగపడుతుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ప్రముఖ క్లాస్-1 కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులరెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, రమేష్, నాగేంద్ర, సర్పంచ్‌లు దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, గోపి, కరిముల్లా, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 40 కోట్లతో గుంజనేరు రక్షణ గోడ

రైల్వేకోడూరు పట్టణంలోని ఎంతోకాలంగా ప్రజలు ఎదురు చూస్తున్న గుంజనేరు రక్షణ గోడ 40 కోట్లతో నిర్మాణం బుధవారం నుండి జరుగుతుందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, క్లాస్-1 కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులరెడ్డిలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో ఈ రక్షణ గోడను వేగవంతంగా నిర్మిస్తామని, నాణ్యతలో రాజీ లేకుండా రైల్వేకోడూరు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు వారు తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు రక్షణ గోడ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు ఇరిగేషన్ డిఇ చెంగల్‌రాయుడు, సంబంధిత ఇంజనీర్‌లు పాల్గొన్నారు.

## మానవ వ్యాధుల అధ్యయనంపై వైవియూలో సెమినార్

వైవీయూ, జనవరి 30 ప్రభాతవార్త :



యోగి వేమన విశ్వవిద్యా లయం జంతు శాస్త్ర శాఖ ఫిబ్రవరి 6,7 తేదీలలో "మానవ వ్యాధుల అధ్యయనం కోసం జంతు నమూనాలుబీ నైతిక విలువలు, ప్రత్యామ్నాయ మార్గాలు " అనే అంశంపై నిర్వహించే సెమినార్ ప్రయోజనకరమైనదని ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. మంగళ వారం వీసీ తన ఛాంబర్‌లో సెమినార్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ప్రధానాచార్య లు ఎస్ రఘునాథ్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ జంతు నమూనాలు వైద్య పరిశోధన, ఔషధ అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. అలానే మానవునిలో వ్యాధులు గుర్తించేందుకు సహాయపడతాయన్నారు. ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ జంతువులు ప్రయోగాలలో ఉపయోగిస్తున్నారు. ఆ సమయంలో జంతువులు అనుభవించే నొప్పి, బాధ మరణం చర్చనీయాంశంగా మారింది. పరిశోధనలో ప్రత్యామ్నాయ పద్ధతులను వినియోగించే విషయమై నిపుణులు ప్రసంగిస్తారన్నారు. జంతు శాస్త్ర శాఖ సహ ఆచార్యులు, సెమినార్ కన్వీనర్ డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్‌ప్రింట్ అండ్ డయాగ్నొస్టిక్ సైంటిస్ట్ డా. మద్దిక సుబ్బా రెడ్డి, హైదరాబాద్ సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. ఎం. జెరాల్డ్ మహేష్ కుమార్, తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు విహెచ్ రావు అలానే పలు పరిశోధన సంస్థల నుంచి పరిశోధకులు శాస్త్రీయ ఉపన్యాసం ఇవ్వడానికి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూరవిద్య సంచాలకులు ఆచార్య కే కృష్ణారెడ్డి, ఉపసంచాలకులు డా. శ్రీధర్ బాబు, సెమినార్ నిర్వహణ సంఘం సభ్యులు డా. ఎస్.పి.వెంకట రమణ, డా. వి. అను ప్రసన్న, డా. ఎ.టి. వెంకట్రమణా రెడ్డి, డా. ఎ.ఎస్. పి., దాస్, బి. మనస్వి పాల్గొన్నారు.

## విధానాలు నచ్చకపోతే ఎమ్మెల్సీ పదవీ తీసుకోకుండా ఉండాల్సింది

– కడప మేయర్ సురేష్‌బాబు

కడప కార్పొరేషన్, జనవరి 30, ప్రభాతవార్త:



వయసు రీత్యా గౌరవాన్ని ఎమ్మెల్సీ రామచంద్రయ్య కాపాడుకోవాలని కడప మేయర్ సురేష్‌బాబు హితవు పలికారు. కేవలం ఎన్నికల దృష్ట్యా వైసీపీపైన ఎమ్మెల్సీ రామచంద్రయ్య బురదచల్లడం పెద్ద మనిషి తరహాకి విలువ కాదన్నారు. ఒకటిన్నర సంవత్సరం ముందు ఎమ్మెల్సీ పదవి ఇచ్చేటప్పుడు విధి విధానాలను తెలుసుకొని ఎమ్మెల్సీ పదవిని తీసుకోవాల్సిందన్నారు. మంగళవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో పత్రికల సమావేశంలో కడప మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ వైసీపీ విధి విధానాలు తెలియకుండా ఎమ్మెల్సీ పదవిని తీసుకొని సీఎం జగన్‌ను పొగడ్తలతో ముంచెత్తిన వ్యక్తి రామచంద్రయ్య అని గుర్తు చేశారు. ఆయన వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఆయన అర్ధరాత్రి పిలిచినా మేము డిబేట్‌కు సిద్ధమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సూర్యనారాయణ, మల్లి, వైసీపీ నేత సుబ్బాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో గాంధీ వర్ధంతి వేడుకలు

మైదుకూరు జనవరి 30, ప్రభాత వార్త :



జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మైదుకూరు అమ్మవారిశాలలో ఆర్యవైశ్యసభ సభ్యులు గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు పల్లె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాంతంత్ర్య ఉద్యమంలో గాంధీ చేసిన కృషిని కొనియాడారు. మైదుకూరులో మహాత్మాగాంధీ మరియు పొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహాలు త్వరలో ఏర్పాటు చెస్తామని ఆర్యవైశ్యసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంతు వెంకట సుబ్బయ్య, దరిశా వరహాలు గారి సునీల్ కుమార్, ఎలిశెట్టి గురుప్రసాద్, శంకూరు రమణయ్య, చిలంకూరు మారుతి, పబ్బతి వేణు, పేరూరు రాము, అయ్యపశెట్టి సురేంద్ర, పబ్బతి మలిపెద్దు, హరినాథ్. గోపాల్, కోల శివయ్య, ఇమ్మడి శెట్టి సతీష్, పాలూరు చంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో సంతృప్తిగా సేవలందించా

మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త



రాజంపేట మున్సిపాలిటిలో విధి నిర్వహణలో చేతనైన మేరకు అంకితభావంతో సంతృప్తిగా పనిచేశానని మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా నాయుడుపేటకు బదిలీ అయిన సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు. కమిషనర్‌కు జ్ఞాపికను అందజేశారు. అనంతరం స్థానిక కళాంజలి కళ్యాణమండపంలో జరిగిన వీడ్కోలు సభలో ఘనంగా కమిషనర్ జనార్ధన్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు కూండ్ల వెంకటరమణారెడ్డి, పసుపులేటి సుధాకర్, సనిశెట్టి నవీన్‌కుమార్, పెనిగలపాటి పెంచలయ్యనాయుడు, కోఆప్షన్ మెంబరు రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.